## 25వేల ఓట్ల మెజార్టీ ఖాయం



నార్లాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గౌరారం వెంకట్‌రెడ్డి

కొల్లాపూర్, నవంబర్ 9: కొల్లాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి 25వేల ఓట్ల మెజార్టీతో గెలుపు ఖాయమని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గౌరారం వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని నార్లాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పట్ల జనంలో ఇంకా వ్యతిరేకత తగ్గలేదన్నారు. ఏడోసారి కాంగ్రెస్ తరుపున ఎన్నికల బరిలో నిలిచారని, ఆయన మాటల పట్ల జనానికి విశ్వాసం లేకపోగా, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ పథకాలకు వారంటీ లేదని విమర్శించారు. ఆ పార్టీలో కష్టపడి కోట్ల రూపాయలు ఖర్చు చేసినా నాయకుడికి టికెట్ ఇవ్వకుండా కోట్లు కుమ్మరించిన పారాచూట్‌లకే టికెట్లు అమ్ముకుంటున్నప్పుడు నాయకులు చెప్పే మాయమాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి అప్రమత్తం చేయాలని కార్యకర్తలకు సూచించారు. జూపల్లి గత పాలనలో నార్లాపూర్ వద్ద పెద్దగట్టు చిన్నవాగు పై వంతెనను చేపట్టలేదని,ఆ వంతెనను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తెచ్చారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి నీరడి నర్సింహ, జర్పటి శివ, పెబ్బేటి వెంటకయ్య చేరారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు దగడాల సుదర్శన్‌గౌడ్, మహేశ్వర్ రెడ్డి, అయ్యపురెడ్డి, సర్పంచ్ చిట్టెమ్మవెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు



బీరం విజయమ్మ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి నరేందర్‌యాదవ్

చిన్నంబావి, నవంబర్ 9: రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే బీఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నాయకులు చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం సతీమణి విజయమ్మ అన్నారు. బుధవారం రాత్రి ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేందర్‌యాదవ్, లక్ష్మీపల్లికి చెందిన విజయ్‌కుమార్, కేశిరెడ్డి, ప్రభాస్‌రెడ్డి విజయమ్మ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా పార్టీలో చేరిన వారికి ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేందర్‌యాదవ్ మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో హర్షవర్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, చిన్నారెడ్డి, నరసింహ, పార్టీలో చేరారు.

## బాడుగదిన్నెలో కాంగ్రెస్ ఖాళీ..

కోడేరు నవంబర్ 9: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం మాతృమూర్తి బిచ్చమ్మ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాడుగదిన్నె, బాడుగదిన్నెతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలపీరు, లచ్చనాయక్ ఆధ్వర్యంలో 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జంబుల బుచ్చారెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు శేఖర్‌యాదవ్, మాజీ సర్పంచు కృష్ణయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

- పలు గ్రామాల నుంచి వందమంది కాంగ్రెస్ నాయకులు చేరిక
- ఆహ్వానించిన ఎంపీ రాములు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



కొల్లాపూర్‌లో ఎంపీ రాములు, ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు

కొల్లాపూర్, నవంబర్ 9: నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర కొనసాగుతున్నది. నిత్యం వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కొందరు, ఇతర పార్టీలో గుర్తింపు లేదంటూ మరికొందరు పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలోనే కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన సుమారు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములుతో పాటు బీరం, గులాబీ కండువాలు వేసి ఆహ్వానించారు. కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్ల గ్రామ ఉపసర్పంచ్ రాధా నాగరాజుతో పాటు 30 మంది,పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల, సాతాపూర్ గ్రామాలకు చెందిన మరో 70మంది గులాబీ గూటికి చేరారు.ఈ సందర్భంగా ఎంపీ రాములు,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వంలో సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకూ చేరాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఫథకాలు అర్హులకు అందాలంటే దళారీల చేతులు తడపాల్సి వచ్చేదన్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పథకాలు అందుతున్నాయన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆయా మండలాల అధ్యక్షులు గణేశ్‌రావు, రామచందర్‌యాదవ్ తదితరులున్నారు.

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించాలి

- పార్టీ పట్టణ ముఖ్యనాయకులకు ఎంపీ రాములు దిశానిర్దేశం



మాట్లాడుతున్న పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు

కొల్లాపూర్, నవంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించాలని నాగర్‌కర్నూల్ ఎంపీ, పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి రాములు చెప్పారు. గురువారం ఆయన పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిచారి ఇంట్లో పార్టీ ముఖ్యులతో సమీక్షలో మాట్లాడారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహం పై చర్చించారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం చేసిన అనేక శాశ్వత అభివృద్ధి పనుల గురించి ఓటర్లకు వివరించాలని సూచించారు. పేదింట్లో ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దవాఖానల్లో కాన్పులు చేసుకున్న మహిళలకు కేసీఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు సైతం పెంచడం జరుగుతుందన్నారు.తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం, రూ,400లకే సిలిండర్ అందజేయనున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ద్వారా ఎన్నికల్లో ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ తుచతప్పకుండా అమలుచేయనున్నారని అన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ద్వారా మిగిలిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిరి, కౌన్సిలర్లు పస్పుల కృష్ణ, పొడేండ్లసత్యం యాదవ్, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు రుక్మదిన్, బండల వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖరాచారి, బొరెల్లిమహేశ్, ఎల్ఐసీ పాష, శీలం వెంకటేష్, మధు, కుమార్, పుట్టపాగరవి, హుస్సేన్, నయీం, రాజు, జకీర్ ఉన్నారు.

# కారుతోనే మరింత అభివృద్ధి

పెంట్లవెల్లి, నవంబర్ 9: కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోమారు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ఆశ్వీరదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తోబుట్టువులు ఉమాదేవి,వీణ అన్నారు. గురువారం మండలంలోని జటప్రోల్‌లో గ్రామ సర్పంచ్ ఎస్‌కే ఖాజా ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ జటప్రోల్ గ్రామాని పర్యాటకంగా తీర్చిదిద్దేందు కోసం ఎమ్మెల్యే బీరం కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎనికల్లో కారు గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. గ్రామ ఉప్ప సర్పంచ్ నవీన్, బీఆర్ఎస్ నాయకులు షాబుద్దిన్, చాపల వెంకటస్వామి, శ్రీనివాసులు, రాజు, చక్రవర్తి, పుల్లన్న యాదవ్, నరేందర్‌గౌడ్, జాపర్ ఉస్సేన్ ఉన్నారు.



జటప్రోల్‌లో ప్రచారం చేస్తున్న ఉమాదేవి,వీణ తదితతరులు

## కొల్లాపూర్‌లో 8 నామినేషన్లు దాఖలు

కొల్లాపూర్, నవంబర్ 9: కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడో రోజు గురువారం మొత్తం 8 నామినేషన్లు దాఖలయ్యాయి. 3వ తేదీ నుంచి ఇప్పటి వరకు మొత్తం 23 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుమార్ దీపక్ తెలిపారు. నామినేషన్లు వేసిన వారిలో బీరం విజయ (బీఆర్ఎస్), ఎల్లేని సుధాకర్‌రావు(బీజేపీ), బింగి సాయన్న(ప్రజా పార్టీ), గుంటి విక్రమ్(సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి), కాటమోని తిరుపతమ్మ( భారత చైతన్య యువజన పార్టీ), కర్నె శిరీష(ఇండి), నేనావత్ శివ( నవరంగ్‌కాంగ్రెస్), జూపల్లికృష్ణారావు (కాంగ్రెస్) ఉన్నారు.

## బీజేపీ చీరలు పట్టివేత

పాన్‌గల్, నవంబర్ 9: ఎన్నికల్లో ఓట్లు రాబట్టాలనే ఉద్దేశంతో బీజేపీ పార్టీ నాయకులు ప్రజలకు పంచేందుకు సిద్ధంగా ఉన్న చీరలను గురువారం రాత్రి పట్టుకున్న సంఘటన మండలంలోని రేమద్దుల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై వేణు తెలిపిన వివరాల ప్రకారం.. రేమద్దుల గ్రామంలో బీజేపీ నాయకులు చీరలు పంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామాన్ని సందర్శించి రెండు నివాస గబుహాల్లో మొత్తం 232 చీరలు పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎఫ్ఎస్టీ ఏఈ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంటి యజమాలను విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్న ఎస్సై వేణు తెలిపారు.

## ఇంటింటి ప్రచారం

పెద్దకొత్తపల్లి, నవంబర్ 9: ఎమ్మెల్యే బీరం గెలుపు కొరకు కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని బీఆర్ఎస్ మండల నాయకుడు మాజీ సర్పంచ్ నరసింహ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బడుగు వర్గాల సంక్షేమం కొరకు ఎంతో కృషి చేశారని గ్రామాల్లో కార్యకర్తలు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య జంపయ్య రాముడు సుధాకర్ రెడ్డి మైసమ్మ డైరెక్టర్ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.